www.methukuseema news

Methuku Seema

# మెతుకు సీమ

నిత్యం - ప్రజల పక్షం

తెలుగు డిజిటల్ దిన పత్రిక

హైదరాబాద్ | సంపుటి :01 | సంచిక :10 | ఆదివారం | 10 నవంబర్ 2024




Published from : Hyderabad,Sanagareddy

పేజీలు :06 వేల : 5.00



# పచ్చి అబద్ధాలు

## హామీలు అమలు చేయలేదనడం విడ్డూరం

### మా రాష్ట్రాలకు వచ్చి చూడాలని బిజెపికి కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల సిఎంల సవాల్

### ప్రగల్భాలు పలికేందుకు మహారాష్ట్రలో ఎలాంటి విజయగాథలు లేవని

### బిజెపిపై తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి ఫైర్

ముంబయ్,నవంబర్ 10 ( మెతుకు సీమ న్యూస్) : ఇటీవల కాలంలో అసెంబ్లీ ఎన్నికల జరిగిన రాష్ట్రాల్లో పోలింగ్కు ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నేరవేర్చలేదు అని బిజెపి చేసిన ఆరోపణలపై ఆ పార్టీ ఘాటుగా కౌంటర్ ఇచ్చింది. హామీల అమలుపై తమ రాష్ట్రా లకు వచ్చి చూడాలని పేర్కొంటూ కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలైన తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రులు, కర్నాటక ఉప ముఖ్యమంత్రి కాషాయ పార్టీపై తీవ్రస్థాయిలో మండిప డ్డారు. మహారాష్ట్ర రాజధాని ముంబయిలో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి , హిమాచల్ సిఎం సుఖ్విందర్ సింగ్ సుఖు, కర్నా టక ఉప ముఖ్యమంత్రి డికె శివకుమార్లు మాట్లాడారు. తెలంగాణలో అమలు చేస్తున్న పథకాలు గురించి ప్రధాని మోడీ పచ్చి అబద్ధాలు చెబుతున్నారని రేవంత్రెడ్డి మండిప డ్డారు. తాము ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను మిగతా 2 లో..

# ఆ రాష్ట్రాలన్నీ కాంగ్రెసు ఎటిఎంలు



### ఎంవిఎ అంటేనే అవినీతి, కుంభకోణాలకు నెలవు మోదీ

అకోలా,నవంబర్ 10 ( మెతుకు సీమ న్యూస్) : దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు ఎక్కడ ఏర్పడినా ఆయా రాష్ట్రాలు ఆ పార్టీ రాజ కుటుంబాలకు (షహీ పరివార్) ఎటిఎంలా మారుతున్నాయని ప్రధాని మోడీ విమర్శించారు. మహారాష్ట్రను కాంగ్రెస్ కు ఎటిఎంలా మారబోనీయమని స్పష్టం చేశారు. శనివారం ఆయన అకోలాలో నిర్వహించిన ఎన్నికల ర్యాలీలో పాల్గొని ప్రసంగించారు. ఎన్నికల్లో గెలుపొందేందుకు కాంగ్రెస్ అవినీతికి పాల్పడుతోందని, ఒక్క సారి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ పార్టీ మరెంత అవినీతికి పాల్పడు తుందో ఊహించుకోవచ్చునని ప్రధాని అన్నారు. కాంగ్రెస్ ఎక్కడ ప్రభు త్వాన్ని ఏర్పాటు చేసినా, ఆ రాష్ట్రం ఆ పార్టీ షాహీ పరివార్కు ఎటిఎం అవుతుందన్నారు. మహారాష్ట్ర ఎన్నికల కోసం (కాంగ్రెస్ పాలిత) కర్ణాట కలో మద్యం వ్యాపారం నుండి 700 కోట్ల రూపాయల దోపిడీ జరిగిం దని, తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్ కూడా ఈ షాహీ పరివారు ఎటి ఎంలుగా మారాయని దుయ్యబట్టారు. మహాయుతి (మహారాష్ట్రలో పాలక కూటమి) మేనిఫెస్టోలో మహిళల భద్రత, ఉద్యోగ అవకాశాలు, లడ్కీ బహిన్ యోజన విస్తరణపై దృష్టి సారిస్తే... కాంగ్రెస్, శివసేన (యు బిటి), శరద్ పవార్ ఎన్సిపితో కూడిన మహా వికాస్ అఘాడీ మాత్రం 'ఘోటాల పత్ర'తో ప్రజల ముందుకు వచ్చాయని విమర్శించారు. ఎంవిఎ అంటేనే అవినీతి, కుంభకోణాలకు నెలవు అని మోదీ చెప్పుకొచ్చారు. బాబా సాహెబ్ అంబేద్కర్ 'పంచతీర్థం'ని ఎప్పుడైనా సందర్శించి ఉంటే కాంగ్రెస్ పార్టీ షాహీ పరివార్ నిరూపించుకోవాలని సవాల్ విసిరారు. కులాలు, వర్గాలను ఒకదానితో ఒకటి కొట్లాడుకునేలా చేయడం, దళితులు, వెనుకబడిన వర్గాలను ఏకం చేయకూడదనేది కాంగ్రెస్ గేమ్ ప్లాన్ అని, కానీ హర్యానా ప్రజలు 'ఏక్ హై తో సేఫ్ హై' మంత్రంతో ఆ కుట్రంప భగ్న చేశారన్నారు. ఒబిసిలు, ఆదివాసీలు, దళి తుల ఓట్లు చీలిపోతే మళ్లీ అధికారంలోకి రావచ్చాని కాంగ్రెస్ కలలుగంటోందని మోడీ ఎద్దేవా చేశారు. హర్యా నాలో జరిగిన అల్లర్లలో దళితులు హత్యకు గురయ్యారని, నేరస్తులకు కాంగ్రెస్ అండగా నిలిచింది అని ప్రధాని అన్నారు. దేశం బలహీనపడితేనే కాంగ్రెస్ బలపడుతుందని కాంగ్రెస్కు తెలుసునన్నారు. మిగతా 2 లో..



## నాడు ప్రజలకు జీవనది నేడు..

# జీవులకు ప్రాణసంకటం

- ఒకప్పుడు బతుకు దెరువు ఇచ్చిన మూసీ ఇప్పుడు శాపమైంది. - ముఖ్యమంత్రి పర్యటనలో సంగెం ప్రజల ఆవేదన

- మూసీ పునరుజ్జీవం పట్ల హర్షాతిరేకం

# వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమే



### 11 నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో అసంతృప్తి ఏం కోల్పోయారో తెలిసొచ్చింది

### :మాజీ సిఎం కెసిఆర్

సిద్దిపేట ప్రతినిది,నవంబర్ 10 ( మెతుకు సీమ న్యూస్) : చాలా రోజులుగా ఫాంహౌస్కే పరిమితమైన బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. కొత్త ప్రభుత్వం ఏర్పాటై 11 నెలలు పూర్తయిందని.. ప్రజలు ఏం కోల్పోయారో వారికి తెలిసొచ్చిందని బిఆర్ఎస్ అధినేత మాజీ సీఎం కెసిఆర్ అన్నారు. మళ్లీ బీఆర్ ఎస్ అధికారంలోకి వస్తుందని ప్రజలు చెబుతున్నా రని తెలిపారు. ఎర్రవెల్లిలోని తన ఫాంహౌస్లో పాల కుర్తి నియోజకవర్గ బీఆర్ఎస్ నేతలతో కేసీఆర్ సమా వేశమయ్యారు. తమ పార్టీ శ్రేణులు హైరానా పడా ల్సిన అవసరం లేదన్నారు. సమాజాన్నీ నిల బెట్టి,నిర్మాణం చేయాల్సిన ప్రభుత్వం కూలగొడుతా మని పిచ్చిపిచ్చి మిగతా 2 లో..

# పచ్చి అబద్ధాలు

చేస్తున్నారని స్పష్టం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన రైతు రుణాలను మాఫీ చేశామన్నారు. 22,22,067 మంది రైతులకు సంబంధి రూ. 17,869 రుణాలు మాఫీ అయ్యాయని చెప్పారు. పది నెల ల్లోనే తమ ప్రభుత్వం యువతకు 50 వేల ప్రభుత్వ ఉద్యో గాలు ఇచ్చిందని, 200 యూనిట్ల మేరకు ఉచిత విద్యుత్ పథకం కింద 50 లక్షల కుటుంబాలు లబ్ధి పొందుతున్నా యని తెలిపారు. మహారాష్ట్రలో ప్రగల్భాలు పలికేందుకు బిజె పికి ఎలాంటిట విజయగాథలు లేవని ధ్వజమెత్తారు. పెద్ద ఎత్తున పెట్టుబడులు పెట్టే ప్రాజెక్టులను మహారాష్ట్ర నుంచి గుజరాత్కు తరలించుకుపోయిందని, అలాంటి కాషాయ పార్టీని రాష్ట్రంలో కనుమరుగు చేయాలని ప్రజలకు రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. కలిసి ఉంటేనే రక్షణ అనే మోదీ సందే శంపై ప్రశ్నించగా సుఖు మాట్లాడుతూ దేశ సంస్కృతిని అది బంధీ చేస్తుందన్నారు. ఇలాంటి వ్యాఖ్యలు చేసే వారు దేశాన్ని ఐక్యంగా ఉంచలేరని విమర్శించారు. జాతిని ఐక్యం చేయ డమే మన సంస్కృతి అని ఆయన చెప్పారు. ప్రజలకు ఎంతో మేలు చేసే పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని తమ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. కొత్త పెన్ష షన్ విధానం కింద నెలకు రూ.5 వేల పింఛన్ తీసుకునే వారు, పాత పెన్షన్ విధానం కింద నెలకు రూ. 50 వేలు పొందుతారని చెప్పారు. 2022 జూన్ ఉద్ధవ్ ఠాక్రే నేతృత్వంలోని ప్రభుత్వం కూలిపోవడాన్ని ప్రస్తావిస్తూ, డబ్బు వినియోగంతో ప్రభుత్వాన్ని పడగొట్టడం ప్రజాస్వా మ్యమా... కాదా.. అని మహారాష్ట్ర ప్రజలు నిర్ణయించుకోవాలి అని ఆయన అన్నారు. బిజెపి 'ఆపరేషన్ లోటస్'ను తమ ప్రభువం సమర్థవంతంగా ఎదు ర్కొందని చెప్పారు. శివకుమార్ మాట్లాడుతూ మహాయుతి నేతలు తమ రాష్ట్రానికి వచ్చి కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలతో రాష్ట్ర ప్రజలు ఏ విధంగా లబ్ధి పొందుతున్నారో చూడాలని డిమాండ్ చేశారు. కర్నాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత సమాజంలోని ప్రతి వర్గానికి ఒకటి లేదా అంతకన్నా ఎక్కువగా పథకాలను అమలు చేశామ న్నారు. ఇదిలా ఉండగా గత వారంలో కాంగ్రెస్ పార్టీ మహారాష్ట్రలో ఎన్ని కల హామీలను ప్రకటించింది. రైతు రుణాలు మాఫీ, ముఖ్యమంత్రి మారీ లడ్కీ బెహిన్ యోజన కింద ఇస్తున్న రూ. 1500లను రెట్టింపు చేస్తామని వాగ్దానం చేసింది.

# జీవులకు ప్రాణసంకటం

హైదరాబాద్,నవంబర్ 10 ( మెతుకు సీమ న్యూస్) : మూసీ ఒకనాడు జీవ నది. రూపాయి బిల్ల వేస్తే కనిపిం చేంత స్వచ్ఛంగా ఉండేది. కొబ్బరి నీటికి తీసిపోని తియ్యదనంతో మనుషులు, జీవరాసుల దాహం తీర్చిన గొప్పనది. అంతేకాదు.. సంగెం గ్రామం వద్ద నది మధ్య లోని భీమ లింగాన్ని నిత్యం తన జలాలతో అభిషేకిస్తూ ముందుకు సాగే మూసీనది ఆధ్యాత్మికతకు సైతం ఆన వాలు. అంత గొప్ప విశిష్టత కలిగిన ఈ మూసీ నది ఒక ప్పుడు లక్షలాది మంది జీవనాధారం కాగా, నేడు వారికి శాపమైంది. మనుషులకే కాదు... ఆ నది పరిసర ప్రాంతంలో సకల జీవరాసులకు ప్రాణ సంకటంగా మారింది. ఎంతో స్వచ్ఛత గలిగిన ఈ నదినే నమ్ముకుని బతికిన నాటి తరం.. ఆ నది దుస్థితిని చూసి నేడు విలవి లాడుతున్నారు. తమకు జీవితాన్ని, బతుకు దెరువు ఇచ్చిన ఈ నది ఎవరో చేస్తున్న పాపాలకు నేడు విషతు ల్యమై భరించలేని కంపుతో భారంగా ముందుకు సాగు తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో తమ జీవనదికి పునరుజ్జీవం కల్పించేందుకు ప్రభుత్వం నడుం బిగించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు. మూసీనది పునరుజ్జీవమే లక్ష్యంగా శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి సంగెం గ్రామం నుంచి 'మూసీ పునరుజ్జీవ సంకల్ప యాత్ర' మొదలు పెట్టారు. ఎన్ని అడ్డుకులు వచ్చినా సంగెం శివయ్య సాక్షిగా మూసీనదికి పునరుజ్జీవం కల్పించి తీరుతామని ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి ప్రతిన బూనడం పట్ల సంగెం వద్ద మూసీ పరివాహక ప్రాంత ప్రజలు, రైతులు, పశువుల కాపర్లు హర్షం వ్యక్తం చేశారు. వారిలో కొందరి అభిప్రాయాలు ఈ విధంగా ఉన్నాయి. తాము పండించిన పంట తాము తినే పరిస్థితి లేదు : రైతు గురువయ్య "ఒక రైతు తాను స్వయంగా పండించిన పంట తానే తినే అవకాశం లేకపోవడం ప్రపంచంలో మరెక్కడా లేని దురదృష్టకర పరిస్థితి. మూసీ నది జలాల కాలుష్యం వల్ల ఇక్కడ పండిన పంటలను తాము ఇత రులకు అమ్మి ఇతరులు పండించిన పంటను కొను క్కొని తినే దౌర్భాగ్య పరిస్థితి తమది. పంట సరిగ్గా పండుతుందా అంటే అదీ లేదు. కాలుష్యజలాల కార ణంగా దిగుబడి కూడా అంతంతమాత్రమే.. చివరికి ఆ పండిన పంటలను అమ్ముకుందామన్నా సరైన ధర కూడా పలకదు. వ్యాపారులు దయ తలచి ఇచ్చిన రేటుకు ధాన్యం అమ్ముకునే పరిస్థితి. ఎక్కువ మాట్లా డితే మురికి నీటితో పండించిన పంటను ఎవరూ కొంటారంటూ ఎదురు ప్రశ్నలు.. అదిమా పరిస్థితి" రైతు గురువయ్య తన ఆవేదనను వ్యక్తం చేశాడు. అనాటి రోజులు ఎటుబాయో: గొర్రెలకాపరియాదయ్య "నా చిన్నతనంలో మూసీనదితీరంలో ఆడుకున్నాం. పాడుకున్నాం. దాహం వేస్తే ఆ నీటిని తాగినాం.. ఆ రోజులు ఎటుబోయేనో ఏమో.. ఈ నీటినే తాము తాగుతూ మూగజీవాలకు కూడా తాగించేవాళ్ళం. కానీ నేడు ఆ నీటిని ముట్టుకుంటేనే దురదలు. వారం రోజుల పాటు చేయంతా మంటలు. ఇప్పుడు పరివాహక ప్రాంతంలో జీవాలను మేపడమంటేనే ఓ సవాల్గా మారింది. ఇక్కడ పెరిగిన మేకలు కొనా లంటే జంకుతున్నారు" అని గొర్రెల కాపరి యాదయ్య చెప్పారు. మూసీ జలాలు అణుబాంబు కంటే ప్రమాదకరంగా మారాయి సంగెం సభలో ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి "వికారాబాద్ గుట్టల్లో అనంత పద్మనాభ స్వామి సాక్షిగా పుట్టిది మూసీనది.. ఈ నది తెలంగాణలో పుట్టి ఉమ్మడి రంగారెడ్డి, హైదరాబాద్, ఉమ్మడి నల్ల గొండ జిల్లాల గుండా 250 కిలోమీటర్లు ప్రవహించి చివరికి తెలంగాణలోనే వాడపల్లి వద్ద కృష్ణమ్మ ఒడిలో ఒదిగిపోయే ప్రత్యేకత మూసీనది.. రంగారెడ్డి, హైద రాబాద్, నల్గొండ జిల్లాల రైతులకు జీవనదిగా ఉండి పాడి పంటలకు నిలువుగా ఉండేవి ఈ ప్రాంతాలు. అదే జీవనది నేడు మురికి కూపంగా మారి విష జలాలలతో అణుబాంబు కంటే ప్రమాదకరంగా మారింది. సంగెం శివయ్య సాక్షిగా చెబుతున్నా ఎవరు అడ్డు వచ్చినా.. అవ సరమైతే వారిని తొక్కుకుంటూ ముందుకు వెళ్లి మరీ మూసీ నదిని పునరుజ్జీవనం చేస్తాం" అని సంగెంలో 'మూసీ పునరుజ్జీవ సంకల్పయాత్ర' సందర్భంగా ముఖ్య మంత్రి రేవంత్రెడ్డి అన్నారు.

# రేవంత్ రెడ్డి, కేసీఆర్‌పై తీవ్రస్థాయిలో మండిపడిన బండి సంజయ్



హైదరాబాద్,నవంబర్ 10 ( మెతుకు సీమ న్యూస్) : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. మహారాష్ట్రలో ఆయన అన్నీ అబద్ధాలు చెబుతున్నారని విమర్శించారు. కరీంనగర్‌లో కార్యకర్తలతో కలిసి ఆయన 'జితేందర్ రెడ్డి' సినిమాను చూశారు. సినిమా యూనిట్‌ను ఆయన అభినందించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ... కాంగ్రెస్ అంటేనే అబద్ధాలు అన్నారు. అందుకే మోసాలు, అబద్ధాలకు రేవంత్ రెడ్డి కేరాఫ్ అడ్రస్‌గా మారారని విమర్శించారు. ఆరు గ్యారెంటీలపై మహారాష్ట్రకు వెళ్లి అబద్ధాలు చెప్పడం కాదని... తెలంగాణలో ఉండి చెప్పాలని సవాల్ చేశారు. నిజంగానే ఆరు గ్యారెంటీలు అమలు చేసి ఉంటే కోట్లాది రూపాయలు ఖర్చు చేసి మహారాష్ట్రలో యాడ్ ఇచ్చారని, అందులో వీటిని ఎందుకు ప్రస్తావించలేదని నిలదీశారు. రైతులందరికీ రుణమాఫీ చేశామని సీఎం చెప్పారని... కానీ 20 లక్షల మంది రైతులకు మాఫీ కాలేదన్నారు. ఇతర హామీలు కూడా అమలు చేయలేదన్నారు. హామీలు నెరవేర్చకుండానే మహారాష్ట్రకు వెళ్లి అబద్ధాలు చెప్పడం సిగ్గుచేటు అన్నారు. మేమూ మహారాష్ట్రలో తెలంగాణ కాంగ్రెస్ నేతల బండారాన్ని బట్టబయలు చేస్తామని హెచ్చరించారు. ప్రభుత్వంపై పదకొండు నెలల కాలంలోనే వ్యతిరేకత వచ్చిందన్నారు. హిమాచల్ ప్రదేశ్, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాలలో ప్రజలను మోసం చేసి ఓట్లు దండుకున్నారని తెలిసే హర్యానాలో ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టారని వ్యాఖ్యానించారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లోనూ అదే పునరావృతం అవుతుందని ధీమా వ్యక్తం చేశారు. బీజేపీపై యుద్ధం చేస్తామని సీఎం అంటున్నారని... ఎందుకు చేస్తారో చెప్పాలని ప్రశ్నించారు. 80 కోట్ల మందికి ఉచిత బియ్యం ఇస్తున్నందుకా? రోడ్లకు నిధులు ఇస్తున్నందుకా? స్మార్ట్ సిటీలు తయారు చేస్తున్నందుకా? గ్రామాలను అభివృద్ధి చేస్తున్నందుకా? ఎందుకు యుద్ధం చేస్తారో చెప్పాలన్నారు. రాష్ట్రంలోని ఒక్కో వ్యక్తిపై కేసీఆర్ ప్రభుత్వం రూ.1 లక్ష అప్పు చేస్తే ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అంతకుమించి చేస్తోందని ధ్వజమెత్తారు. తెలంగాణ ప్రజలు కేసీఆర్‌ను ఎప్పుడో మరిచిపోయారన్నారు. అందుకే ఆయన ఫాంహౌస్‌కు పరిమితమయ్యారని ఎద్దేవా చేశారు. కేసీఆర్ వంటి వారిని తెలంగాణ సమాజం లీడర్‌గా భావించదన్నారు. రాష్ట్రంలో సమస్యలు వచ్చినప్పుడు బయటకు రాని కేసీఆర్... కేటీఆర్ బావమరిది రేవ్ పార్టీలో దొరికితే మాత్రం డీజీపీకి ఫోన్ చేస్తానని అంటున్నాడని విమర్శించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు బీజేపీకే ఓటేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

# మోదీజీ తెలంగాణలో కులగణన మొదలైంది



హైదరాబాద్,నవంబర్ 10 ( మెతుకు సీమ న్యూస్) : తెలంగాణలో రేవంత్ రెడ్డి సర్కార్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగణన సర్వే కంటిన్యూ అవుతోంది. తొలిదశలో భాగంగా కుటుంబ యజమాని, ప్రాథమిక వివరాలతో ప్రతి ఇంటికి స్టిక్కర్లు అంటించే కార్యక్రమం ముగిసిన అనంతరం సమగ్ర కుటుంబ సర్వే ప్రారంభమైంది.. అయితే.. తాము అధికారంలోకి వస్తే కచ్చితంగా కులగణన చేసి తీరుతాం అంటూ.. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చెబుతూ వస్తున్నారు. దీంతోనే అభివృద్ధి సాధ్యం అంటున్నారు. తెలంగాణ ఎన్నికల్లో కులగణన హామీతో పాటు గ్యారెంటీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన చేపట్టి.. స్థానిక సంస్థల ఎన్నికలకు వెళతామని ఇప్పటికే ప్రకటించింది. కులగణనకు ముందు రాష్ట్రంలో పర్యటించిన రాహుల్ గాంధీ.. కులగణన ద్వారా దేశంలో ఏ వర్గం ప్రజలు ఎంతమంది ఉన్నారో తెలుస్తుందన్నారు. దీని ద్వారా అభివృద్ధి ఫలాలు వారికి ఏ విధంగా అందించవచ్చనే అంశంపై స్పష్టత వస్తుందని తెలిపారు. ఈ క్రమంలోనే.. తెలంగాణ కులగణన కొనసాగుతుండటంపై రాహుల్ గాంధీ ఆసక్తికర ట్వీట్ చేశారు. టీవీ9 వీడియోను షేర్ చేసిన రాహుల్ గాంధీ.. ప్రధాని మోదీజీ తెలంగాణలో కులగణన మొదలైందంటూ.. పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "మోదీ జీ తెలంగాణలో నేటి నుంచి కులగణన మొదలైంది. రాష్ట్రంలోని ప్రతి వర్గాల అభివృద్ధికి సంబంధించిన విధానాలను రూపొందించడానికి మేము దీని నుంచి పొందిన డేటాను ఉపయోగిస్తాము. త్వరలో మహారాష్ట్రలో కూడా ఇదే జరగనుంది. దేశంలో సమగ్ర కుల గణన చేపట్టడం బీజేపీకి ఇష్టం లేదన్న సంగతి అందరికీ తెలిసిందే.. నేను మోడీ జీకి స్పష్టంగా చెప్పాలనుకుంటున్నాను.. దేశవ్యాప్తంగా కుల గణనను మీరు ఆపలేరు. ఈ పార్లమెంట్‌లోనే కుల గణనను ఆమోదించి.. రిజర్వేషన్లపై 50% గోడను బద్దలు కొడతాం".. అంటూ రాహుల్ గాంధీ ట్వీట్ చేశారు.

# ఆ రాష్ట్రాలన్నీ కాంగ్రెసు ఏటీఎంలు

అత్యంత ప్రాధాన్యం ఉందని మోదీ తెలిపారు. 2019లో సరిగ్గా ఇదేరోజు సుప్రీంకోర్టు రామమందిరంపై తీర్పుని చ్చిందని గుర్తు చేశారు. ఆ తీర్పు తర్వాత ప్రతి మతంలోని ప్రజలు గొప్ప సున్నితత్వాన్ని ప్రదర్శించారని వ్యాఖ్యానించారు. దేశానికే తొలి ప్రాధాన్యం అనే భావన భారత్కు ఉన్న గొప్ప బలం అని అన్నారు. 'పదేళ్లలో కేంద్రం పేదలకు పక్కా ఇళ్లు నిర్మించింది. మీరు ఇతర గ్రామాలను సందర్శిన ప్పుడు ఇల్లు లేని వారు, గుడిసెల్లో నివసించేవారు కనిపిస్తే వారి వివరాలతో సహా చిరునామాను నాకు పంపించండి. అతడికి శాశ్వతంగా ఒక ఇల్లు సొంతం అవుతుందని నా తరఫున హామీ ఇవ్వండి. కచ్చితంగా ఆ హామీని నేను నెరవే రుస్తా. ఎన్నికల్లో మహాయతి కూటమిని గెలిపిస్తారని ఆశి స్తున్నా' అని మోదీ పేర్కొన్నారు.ఆర్టికల్ 370 అంటే కాంగ్రెస్కు ఎందుకంత ప్రేమ?: కాగా, నాందేడ్లో జరిగిన ఎన్నికల ప్రచారంలో ప్రధాని మాట్లాడుతూ ఆర్టికల్ 370ని రద్దు చేసినా తిరిగి పునరుద్ధరించాలని కాంగ్రెస్ పట్టుబడుతోందని..అదంటే వారికి ఎందుకు అంత ప్రేమ అని ప్రశ్నించారు. మహారాష్ట్ర ప్రజలు బిజెపి, మహాయుతి కూటమికి మద్దతుగా ఓట్లు వేయాలని కోరారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఎన్నికల ర్యాలీల్లో ప్రదర్శించే రాజ్యాంగం అసలైనది కాదని.. నకిలీదని మోదీ పేర్కొన్నారు. ఎరుపు రంగు అట్టవేసి ఉన్న ఖాళీ పేజీల పుస్తకాన్ని చూపిస్తూ.. రాజ్యంగం అని ప్రచారం చేస్తూ రాజ్యాంగాన్ని అవమానిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. డా. అంబేద్కర్పై కాంగ్రెస్కు ఉన్న నిర్లక్ష్యానికి, ద్వేషానికి ఇది నిదర్శనమని మోదీ అన్నారు.

# వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే

సిద్దిపేట ప్రతినిధి,నవంబర్ 10 ( మెతుకు సీమ న్యూస్) : చాలా రోజులుగా ఫాంహౌస్కే పరిమితమైన బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. కొత్త ప్రభుత్వం ఏర్పాటై 11 నెలలు పూర్తయిందని.. ప్రజలు ఏం కోల్పోయారో వారికి తెలిసొచ్చిందని బిఆర్ఎస్ అధినేత మాజీ సీఎం కెసిఆర్ అన్నారు. మళ్లీ బీఆర్ ఎస్ అధికారంలోకి వస్తుందని ప్రజలు చెబుతున్నారని తెలిపారు. ఎర్రవెల్లిలోని తన ఫాంహౌస్లో పాల కుర్తి నియోజకవర్గ బీఆర్ఎస్ నేతలతో కేసీఆర్ సమా వేశమయ్యారు. తమ పార్టీ శ్రేణులు హైరానా పడా ల్సిన అవసరం లేదన్నారు. సమాజాన్నీ నిల బెట్టి,నిర్మాణం చేయాల్సిన ప్రభుత్వం కూలగొడుతా మని పిచ్చిపిచ్చి మాటలు మాట్లాడుతోందని మండి పడ్డారు.ప్రజలు భాధ్యత ఇస్తే అంతే బరువుతో సేవ చేయాలన్నారు. గతంలో మేనిఫెస్టోలో ఇచ్చిన స్పష్టం చేశారు.ప్రస్తుతం ప్రభుత్వంలో ఉన్నవాళ్ళు ఎలా మాట్లాడుతున్నారో ..ఏం చేస్తున్నారో ప్రజ లంతా గమనిస్తున్నారు.. అని కాంగ్రెస్ ప్రభుత్వం తీరుపై కేసీఆర్ మండిపడ్డారు. వచ్చే ఎన్నికల్లో తెలం గాణలో వంద శాతం బీఆర్ఎస్ ప్రభుత్వమే వస్తుం దని ఉద్ఘాటించారు. అక్రమ కేసులు ఎన్ని పెట్టిన భయపడే పనిలేదని పార్టీ శ్రేణులకు భరోసా ఇచ్చారు. లీగల్ పోరాడుదామని పార్టీ నేతలకు దిశానిర్దేశం చేశారు. కాగా శనివారం తన సమ క్షంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్రావు ఆధ్వ ర్యంలో సినిమా ప్రొడ్యుసర్ శ్రీనివాస్ రెడ్డి, సినీ ఆర్టిస్ట్ రవితేజతో పాటుగా పలు పార్టీలకు చెందిన నాయ కులు బీఆర్ఎస్ లో చేరారు.

# యస్ డి ఎఫ్ నిధుల ద్వారా 4 బోర్లు ఏర్పాటు



సదాశివపేట,నవంబర్ 10 ( మెతుకు సీమ న్యూస్) : సదాశివపేట పట్టణంలోని స్థానిక 2వ వార్డులోని శివపురికాలనీ నందు యస్ డి ఎఫ్ నిధుల ద్వారా 4 బోర్లను వేయించి టి.జి.ఐ.ఐ.సి చైర్మన్ తూర్పు నిర్మల రెడ్డి చేతుల మీదిగా ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సి.డి.సి చైర్మన్ గడీల రాంరెడ్డి ఎ.యం.సి చైర్మన్ కుమార్, కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ మునిపల్లి సత్యనారాయణ, కౌన్సిలర్స్ గుండు రవి, శంకర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు చిరు, కోడూరు శరత్, బిట్ల ప్రేమ్, రాములు గౌడ్, వెంకన్న తదితరులు పాల్గొనడం జరిగింది.

---

# కులగణన పకడ్బందీగా నిర్వహించాలి

**- హత్నూర తహశీల్దార్ పర్వీన్ షేక్**





హత్నూర,నవంబర్ 10 ( మెతుకు సీమ న్యూస్) : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నటువంటి కులగణన ఇంటింటి సర్వే పకడ్బందీగా నిర్వహించాలని హత్నూర తహశీల్దార్ పర్వీన్ షేక్ అన్నారు. శనివారం మండల పరిధిలోని నాగుల్ దేవులపల్లి, హత్నూర, గ్రామాలలో కులగణన సర్వేను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కుల సమగ్ర సర్వే ఇంటికి వెళ్లి పకడ్బందీగా సర్వే నిర్వహించాలని, ప్రజలు అనేక సందేహాలు చేస్తుంటారని అందుకు ఎన్యుమరేటర్ల బాధ్యతయుతంగా నివృత్తి చేస్తూ ముందుకు సాగాలని ఆమె సూచించారు. సర్వే చాలా మంచి కార్యక్రమం ప్రజలు సమగ్ర సమాచారం సేకరణ వల్ల అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమ ఫలాలు అందించి వారి ఆర్థికాభివృద్ధికి ఎంతగానో దోహదపడతాయని ఆమె అన్నారు. సర్వే సమాచారం గ్రామస్థాయిలో ప్రతి ఇంటికి వెళ్లే విధంగా కృషి చేయాలని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సర్వే ప్రక్రియను పొరపాట్లకు తావివ్వకుండా చూడాలని సిబ్బందికి సూచించారు.

---

# కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన తహశీల్దార్



హత్నూర,నవంబర్ 10 ( మెతుకు సీమ న్యూస్) : సంగారెడ్డి జిల్లా హత్నూర మండల పరిధిలోని సికింద్లాపూర్ గ్రామంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాలను హత్నూర తహశీల్దార్ పర్వీన్ షేక్ శనివారం పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని ఎలాంటి పరిస్థితుల్లో కూడా దళారులను ఆశ్రయించవద్దని రైతులకు సూచించారు. తేమశాతం ఉండేవిధంగా రైతులు చూసుకోవాలన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద త్రాగే నీరు గోనె సంచులు రైతులకు అందుబాటులో ఉంచాలని ఐకెపి సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఐకెపి సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

---

# సదాశివపేటలో ఘనంగా ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు



సదాశివపేట,నవంబర్ 10 ( మెతుకు సీమ న్యూస్) : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా శుక్రవారం రాత్రి 23 వార్డు లో ఇంచార్జ్ కోడూర్ శరత్ చంద్ర ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టి.జి.ఐ.ఐ.సి చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి పాల్గొని ఆమె చేతుల మీదుగా కేక్ కట్ చేసి చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మా ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిండు నూరేళ్లు చల్లగా బ్రతకాలని ఆ దేవుని వేడుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సి డి సి చైర్మన్ గడిల రామ్ రెడ్డి, కౌన్సిలర్ గుండు రవి, పట్టణ అధ్యక్షుడు మునిపల్లి సత్యనారాయణ, మార్కెట్ కమిటీ చైర్మన్ సడాకుల కుమార్, కాంగ్రెస్ నాయకులు చిరంజీవి, శంకర్ గౌడ్, అర్షద్ పటేల్, రాయపాటి రమేష్, తుకారం, బిట్ల ప్రేమ్ కుమార్, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# హైదరాబాద్ మూసీ నది వద్ద పాదయాత్రకు రెడీ మాజీ మంత్రి హరీష్ రావు




నర్సాపూర్,నవంబర్ 10 ( మెతుకు సీమ న్యూస్) : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాదులో మూసి పరివాహక ప్రాంతం ఇండ్లు కూల్చి నల్గొండలో పాదయాత్ర చేశారని హరీష్ రావు విమర్శించారు. రేవంత్ రెడ్డి హైదరాబాద్ మూసీ వద్ద పాదయాత్ర చేయాలని నల్గొండలో కాదన్నారు. నర్సాపూర్ లో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. 50 సంవత్సరాలు పాలించిన కాంగ్రెస్ పార్టీ నల్గొండ జిల్లాకు తీవ్ర అన్యాయం చేసిందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిల్లర మాటలు మానుకోవాలని ముఖ్యమంత్రి బూతులకు ఏ సర్టిఫికెట్ ఇవ్వాలని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. స్థానిక మాజీ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి తో కలిసి స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మాట్లాడుతూ కోమటిరెడ్డి వెంకటరెడ్డి కెసిఆర్ పై చేసిన వాక్యాలు ప్రజాస్వామికమా అని విమర్శించారు. రాష్ట్రంలో పాలనను గాలికి వదిలేసి మంత్రులు ముఖ్యమంత్రి మాయ మాటల్లో తిరుగుతున్నారని ఆయన ఆరోపించారు.

---

# కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ధర్నా





కొల్చారం,నవంబర్ 10 ( మెతుకు సీమ న్యూస్) : కొల్చారం పట్టణంలో కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ధర్నా శనివారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ మంత్రివర్యులు సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు, నర్సాపూర్ శాసనసభ్యురాలు వాకిటి సునీత లక్ష్మారెడ్డి, సంగారెడ్డి శాసనసభ్యులు చింత ప్రభాకర్, జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు, మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ యాదవ్ రెడ్డి, ఎమ్మెల్సీ, సుభాష్ రెడ్డి ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, నర్సాపూర్ పురపాలక సంఘం చైర్మన్ దుర్గాప్, అశోక్ గౌడ్, కౌన్సిలర్ పంబాల రామచంద్ర బాల్ రెడ్డి హాజరవ్వడం జరిగింది .ఈ కార్యక్రమంలో మండల పార్టీ, అధ్యక్షులు జడ్పీటీసీలు ఎంపీటీసీలు సర్పంచులు ,ఎంపీపీలు కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

---

# మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు, పద్మ దేవేందర్ రెడ్డి లు కార్యకర్తలకు అభివాదం



గుమ్మడిదల,నవంబర్ 10 ( మెతుకు సీమ న్యూస్) : నర్సాపూర్ నియోజకవర్గ పరిధిలోని కొల్చారం మండలం చిన్న ఘనపూరం ధర్నాకు వెళ్తూ గుమ్మడిదల టోల్ ప్లాజా వద్ద దిగి మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే టి హరీష్ రావు, పద్మా దేవేందర్ రెడ్డి, వంటేరు ప్రతాప్ రెడ్డి శనివారం బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలను కలిసి అభివాదం చేశారు. చిన్న ఘనపూరం లో నిర్వహించనున్న ధర్నాను బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి కొలను బాల్ రెడ్డి తదితరులున్నారు.

---

# దైవ సేవే మానవ సేవ

**- గ్రామంలో విగ్రహ ప్రతిష్టాపన**





సదాశివపేట,నవంబర్ 10 ( మెతుకు సీమ న్యూస్) : సదాశివపేట మండల పరిధిలోని ఇశ్రీతాబాద్ గ్రామంలో ఆంజనేయ, గణపతి, దత్తాత్రేయ స్వామివార్ల విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హెూమం, గణపతి, నవగ్రహ, రుద్ర హెూమాలు, అంకురార్పణ తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం బుదేరా నాగరాణి నర్సింలు గౌడ్ (పెద్ద గౌడ్) ఆధ్వర్యంలో భక్తులకు మహా అన్నప్రసాద%శీ% వితరణ చేయడం జరిగింది. ఈ విగ్రహ ప్రతిష్టాపనలో చింత సాయినాథ్ పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాములు గ్రామ ప్రజలు భారీ సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఈ కుబేర్ విధానాన్ని రద్దుచేయాలి

**- టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటరామి రెడ్డి**



మెదక్,నవంబర్ 10 ( మెతుకు సీమ న్యూస్) : ఈ కుబేర్ విధానాన్ని రద్దుచేసి పాత పద్దతిలోనే బిల్లులు చెల్లించేలా చర్యలు చేపట్టాలని టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటరామి రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం టేక్మాల్ మండల కేంద్రంలో అయన విలేకర్లతో మాట్లాడారు. రెండు ఏండ్ల సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న బిల్లులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. గతంలో టీచర్లు దాచుకున్న భవిష్య నిధి డబ్బులు, ఇన్సూరెన్స్ డబ్బులు వెంటనే మంజూరయ్యేవి కానీ గత ప్రభుత్వం తెచ్చిన ఈ కుబేర్ విధానం పూర్తిగా లోప భూయిష్టంగా ఉందన్నారు. దాన్ని రద్దు చేసి నూతన విధానంలో వెంటనే చెల్లింపు జరిగే విధంగా చూడాలన్నారు. నియోజకవర్గస్థాయి ఇంటిగ్రేటెడ్ స్కూల్ విధానాన్ని రద్దుచేసి , ఉన్న పాఠశాలల్ని బాగు చేయాలని డిమాండ్ చేశారు.గత మూడు నాలుగు దశాబ్దాలుగా ఉద్యోగ విధులు నిర్వహించి రిటైర్డ్ అయ్యే ఉపాధ్యాయ, ఉద్యోగుల పెన్షనర్ బెనిఫిట్ లు 30 రోజుల్లో చెల్లించాలన్నారు. విద్యాశాఖలో ఉన్న అన్ని పర్యవేక్షణ స్థాయి పోస్టులైన మండల విద్యాధికారులు, జిల్లా విద్యాధికారులు పోస్టులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులకు సర్వీస్ రూల్స్ అమలు చేయాలని, 317 జీవో బాధిత ఉపాధ్యాయులందరికీ న్యాయం చేయాలన్నారు. పెరిగిన ధరల కనుగుణంగా పిఆర్సి ని ప్రకటించి అమలు చేయాలన్నారు.సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని, ఉపాధ్యాయ ఉద్యోగులందరికీ నగదు రహిత వైద్య విధానాన్ని అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర కౌన్సిలర్లు కే యాదగిరి, హీరాలాల్ తదితరులు పాల్గొన్నారు.

---

# సర్వేలో తప్పులకు తావులేకుండా పూర్తి డాటా నమోదుచేయాలి

**- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**



మెదక్,నవంబర్ 10 ( మెతుకు సీమ న్యూస్) : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో ఎన్యుమరేటర్లు ఎలాంటి తప్పులకు తావు లేకుండా పూర్తి వివరాలు నమోదు చేయాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదేశించారు. శనివారం మెదక్ పట్టణంలో వెంకట్రామ నగర్ కాలనీ హావేలీఘనపూర్ మండలంలోని కొత్తపల్లి గ్రామంలో పర్యటించి కొనసాగుతున్న సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే ను పరిశీలించి మొదటి రోజు వివరాల సేకరణలో ఏమైనా ఇబ్బందులు కలుగుతున్నాయా అని ఎన్యూమరేటర్లను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఇబ్బందులు ఉంటే సూపర్వైజర్లకు మరియు ప్రత్యేక అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మెదక్ జిల్లాలో మూడు రోజుల పాటు 2.20 లక్షల ఇండ్ల జాబితా నమోదు చేయడం జరిగిందన్నారు.కుటుంబ సర్వే జిల్లావ్యాప్తంగా 1600 మంది ఎన్యుమరేటర్లు 170 మంది సూపర్వైజర్లు ద్వారా సర్వే నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండల అభివృద్ధి అధికారులు, మున్సిపల్ కమిషనర్స్ క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తున్నారని, ప్రజలందరికీ సర్వేపై కలెక్టర్ వివరిస్తూ ఎన్యుమరేటర్లు మీ ఇంటికి వచ్చినప్పుడు ఆధార్ కార్డు, రేషన్ కార్డ్, పట్టాదారు పాస్ పుస్తకం సమగ్ర సమాచారం అందించి సహకరించగలరని చెప్పారు. విద్యా, ఉపాధి, ఇతర వివరాలు నమోదు చేస్తున్నట్లు తెలిపారు ప్రజలందరూ ఈ సర్వేపై ఎటువంటి అపోహలు నమ్మవద్దని ఈ సర్వే ప్రక్రియతో ప్రభుత్వ విధానాలు మరియు అభివృద్ధి కార్యక్రమాలను మరింత సమర్ధవంతంగా అమలు చేయడం సాధ్యమవుతుందనీ పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాల లబ్ధికి సర్వే ఎంతగానే ఉపయోగపడుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ సర్వే సమాచారం అంతా గోప్యంగా ఉంచడం జరుగుతుందని మండల అభివృద్ధి అధికారులు మున్సిపల్ కమిషనర్ల పరిధిలో భద్రపరిచి డేటా ఎంట్రీ నమోదు చేయడం జరుగుతుందన్నారు. సర్వే నిర్వహిస్తున్నట్లు గ్రామాల్లో ముందుగా దండోరా వేయించాలని, సూచించారు. సర్వేను ఎంపీడీఓలు మరియు మున్సిపల్ కమిషనర్లు నిరంతరం పర్యవేక్షిస్తూ సూచనలు చేయాలన్నారు. ఎన్యుమరేటర్లకు పుర, గ్రామపంచాయతీ సిబ్బంది పూర్తి సహకారం అందిచాలని సూచించారు. ఉపాధ్యాయులు పాఠశాల సమయం ముగిసిన తర్వాత సర్వేలో పాల్గొనాలని అన్నారు. ఎన్యుమరేటర్లు ఎలాంటి పొరపాట్లు చేయకుండా జాగ్రత్తగా దాదాపు 56 అంశాలతో కూడిన వివరాలను పొందుపరచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ లక్ష్మణ్ బాబు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి సంబంధిత ఎన్యుమరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

---

# నిరుద్యోగ పట్టభద్రుల సమస్యలపై పోరాడుతా

**- గ్రాడ్యుయేట్ యమ ఎల్ సి అభ్యర్థి లంటు చంద్రశేఖర్**

సంగారెడ్డి బ్యూరో,నవంబర్ 10 ( మెతుకు సీమ న్యూస్) : నిరుద్యోగ పట్టభద్రుల సమస్యలపై పొడుతనాన్ని గ్రాడ్యుయేట్ యమ ఎల్ సి అభ్యర్థి లంటు చంద్రశేఖర్ అన్నారు. కంది మండలంలో వివిధ గ్రామాల్లోన్ని పట్టభద్రులను కలసి మద్దతు కోరారు. ఉచిత విద్య, వైద్యం, ఉపాధి సాధనకై కృషిచేస్తానని హామీ ఇచ్చారు. తనకు మొదటి ప్రాథన్యత ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. రాబోయే గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో గెలపిస్తే పట్టభద్రుల అభివృద్ధి కి పాటుపడతా అన్ని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో నాయ్యవాది దొడ్ల శ్రీనివాస్ రెడ్డి, వివిధ యువజన సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# కెసిఆర్ రైతుల సీఎం అయితే రేవంత్ బూతుల సీఎం

**- ఆరు గ్యారెంటీల అమలులో పూర్తిగా ఫెయిల్**
**- మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు**






మెదక్,నవంబర్ 10 ( మెతుకు సీమ న్యూస్) : బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ రైతుల సీఎం అయితే రేవంత్ బూతుల సీఎం అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు విమర్శించారు. ఆరు గ్యారెంటీల అమలులో కాంగ్రెస్ సర్కార్ పూర్తిగా ఫెయిల్ అయిపోయిందని ఆరోపించారు. శనివారం కొల్చారం మండల కేంద్రంలో నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి అధ్యక్షతన రైతు వ్యతిరేక విధానాలపై రైతు దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై హరిష్ రావు మాట్లాడుతూ మొద్దు నిద్ర పోతున్న కాంగ్రెస్ ప్రభుత్వం కళ్ళు తెరవాలని, రైతులు పండించిన చివరి ధాన్యం గింజ వరకు కొనుగోలు చేయాలనీ అయన డిమాండ్ చేశారు. ఎన్నికల్లో చెప్పని ఎన్నో పథకాలు రైతుల కోసం కెసిఆర్ పెట్టిండని గుర్తుచేశారు. పదేపదే భూతులు మాట్లాడుతూ రేవంత్ రెడ్డి బూతుల సీఎం చరిత్ర లో నిలిచిండని ఏద్దేవా చేశారు. ఆరు గ్యారెంటీలు అమలు చేసిన అని మహారాష్ట్ర లో రేవంత్ చెపుతుండని, అందరిని మోసం చేసి మహారాష్ట్ర లో అబద్దాలు మాట్లాడుతుండన్నారు. రైతులకు డిసెంబర్ 9న రుణమాఫీ చేస్తానని మోసం చేశారన్నారు. రుణమాఫీ చేయలేదని అడిగితె దేవుళ్ళ మీద ఓట్లు పెట్టిండన్నారు. దేశంలో దేవుణ్ణి మోసం చేసిన ఒకే ఒక్క ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. రేవంత్ రెడ్డి వచ్చాక గ్యారెంటీ లకు, బాండ్ పేపర్లకు విలువ లేకుండా పోయిందని విమర్శించారు. ఆరు గ్యారెంటీలని కాంగ్రెస్ ఓట్లను డబ్బాలో వేసుకుని ప్రజల నమ్మకాన్ని వమ్ము చేసింద్రన్నారు. 100రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని మోసం చేశారన్నారు. బిఆర్ఎస్ పార్టీ కొట్లాడితేనే కొంచమైనా రుణమాఫీ అయిందన్నారు. పంద్రాగస్టు రుణమాఫీ చేస్తానని నాతో ఛాలెంజ్ విసిరిండని, వాయిదాల మీద వాయిదాలు పెడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వాయిదాల ప్రభుత్వం గా మారిందని ఏద్దేవా చేశారు.ఇండ్లు ఎక్కడ కులగొట్టిండో అక్కడ నుంచి పాదయాత్ర స్టార్ట్ చేద్దాం రా రేవంత్ రెడ్డి అని సవాల్ విసిరారు. మూసీ మురికికి కారకులు కాంగ్రెస్, టిడిపి నేతలన్నారు.ఆంధ్ర బాబుల బ్యాగులు మోసి తెలంగాణ ఉద్యమ కారులమీద తుపాకీ పెట్టిన రేవంత్ రెడ్డి కి బిఆర్ఎస్ పోరాటాల గురించి ఏం తెల్సునన్నారు. నీ సవాల్ కు నేను రేడి.. ఎక్కడ ఇండ్లు కూలగోడితే అక్కడ నుంచి పాదయాత్ర చేద్దామన్నారు.రేవంత్ రెడ్డి డైవర్శన్ పాలిటిక్స్ చేస్తున్నారని విమర్శించారు. రేవంత్ ది తిట్లు అయితే బిఆర్ఎస్ ది కిట్ల సర్కార్ అన్నారు. అధికారంలోకి వచ్చాక ఒక్కసారి కూడా రైతుబంధు ఇవ్వలేదని, మాటలు కాదు.. ప్రజలకు చేతలు చూపించు అని అయన అన్నారు. రేవంత్ అందితే జుట్టు.. లేదంటే అబద్దాలు మాట్లాడుతుండన్నారు. సీఎం సోయితో మాట్లాడాలని, అయన మాట్లాడే మాటలతో సిం ఖుర్చీ కి విలువలేకుండా చేశారన్నారు. రైతుల ధాన్యం ఎప్పుడూ కొంటారో చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం కొనకపోవడంతో రైతులు దాన్యాన్ని దళారులకు అమ్ముకుంటున్నారన్నారు. కల్లాల వద్దకు సీఎం, మంత్రులు రావాలి. రైతుల గోస తెలుస్తదన్నారు. రైతు భరోసా ఇచ్చే దాక కాంగ్రెసోళ్లను నిలదీయండని పిలుపునిచ్చారు. రైతులు రోడ్ల మీద.. మంత్రులు గాలిమోటార్లలో గాలిలో తిరుగుతూ విహార యాత్రలు చేస్తున్నారని ఏద్దేవా చేశారు. రేవంత్ కు మహారాష్ట్ర కు డబ్బు మూటలు పంపేపనిలో ఉన్నారని, కాంగ్రెస్ గ్యారెంటీల గారేడీ అర్థమైంది. మహారాష్ట్ర లోనూ ఓటమి తప్పదన్నారు. సర్వే కు వచ్చినోళ్లకు రుణమాఫీ చేయమని సర్వే లో రాయించండన్నారు. ఎప్పుడూ ఎన్నికలు వచ్చిన బిఆర్ఎస్ కు వంద సీట్లు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్బంగా మండలంలోని చిన్న ఘనపూర్ లో ఏర్పాటుచేసిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించారు. కౌడిపల్లి మండలంలో పలువురు రైతులతో మాట్లాడి ధాన్యం కొనుగోళ్ళ పై ఆరా తీశారు. ఈ కార్యక్రమాల్లో ఎమ్మెల్యేలు, చింత ప్రభాకర్, మాణిక్ రావు, ఎమ్మెల్సీలు శేరి సుభాష్ రెడ్డి, దేశపతి శ్రీనివాస్,యాదవ రెడ్డి బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు పద్మా దేవేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

---

# కుల గణన కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు అధికారులు



రాయికోడ్,నవంబర్ 10 ( మెతుకు సీమ న్యూస్) : సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల పరిధిలోని సింగితం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాది, రాజకీయ, కుల గణన కార్యక్రమాన్ని శనివారం నాడు గ్రామంలోని 5వ వార్డు లో ప్రారంభించారు, కుల గణనకు సంబంధించిన స్టిక్కర్లను అతికించిన రాయికోడ్ మండల ప్రత్యేక అధికారి జగదీశ్, రాయికోడ్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రశాంత్ పాటిల్, పంచాయతీ కార్యదర్శి అనిల్, ఖాజా, శ్రీనివాస్ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

---

# మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను మర్యాదపూర్వకంగా కలసిన బీ ఆర్ యస్ నాయకులు

సంగారెడ్డి బ్యూరో,నవంబర్ 10 ( మెతుకు సీమ న్యూస్) : బీ ఆర్ యస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను ఎర్రవెల్లి వ్యవసాయ క్షేత్రంలో బీ ఆర్ యస్ జిల్లా నాయకులు, తాజా మాజీ ఇంద్రకరణ్ ఎంపీటీసీ చెంద్రి శ్రీనివాస్, నాయకులు బైండ్ల శివ కుమార్, జొన్నాడ రమేష్, అఖిల్ లు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్బంగా కేసీఆర్ మాట్లాడుతూ ప్రజల మధ్యలో ఉంటూ వారికి అండగా ఉండేందుకు కృషి చేయాలని చెప్పినట్లు తెలిపారు.

